## ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!



# భస్మాసుర 'హస్తం'

**వ్యవసాయాన్ని ఆగం జేసేందుకు కాంగ్రెస్ కుట్ర**

- రైతులు బాగుపడడాన్ని ఓర్చుకోలేక పోతున్న హస్తం పార్టీ
- అందుకే రేవంత్ 'మూడు గంటల కరెంట్' పాట
- 10హెచ్‌పీ మోటర్లు పెట్టాలని కల్లబొల్లి మాటలు
- ధరణి ఎత్తేస్తే మళ్లీ భూ పంచాయితీలు మొదలు
- కాంగ్రెస్‌పై రైతాంగం కన్నెర్ర.. ఓటుతో బుద్ధి చెబుతామని హెచ్చరిక
- రైతు నేస్తం కేసీఆర్‌కే మా మద్దతు అని ప్రకటన

### 10హెచ్‌పీతో ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపోతాయి..



కాంగ్రెస్ పార్టీ నాయకుడు రేవంత్ రెడ్డి చెప్తుండు.. 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకుంటే గంటకు ఎకరం చొప్పున పారుకం అవుతదని. అసలు 10హెచ్‌పీ మోటర్లు అందరూ పెట్టి గంట కరెంటుకు మోటర్లు ఒత్తితే ట్రాన్స్‌ఫార్మర్లు ఉంటాయా? పగిలిపోయి యాడియాడ పేలిపోతాయి. గట్లయితే రైతులకు వచ్చే కరెంటు ఆయింతకు రాదు. కాంగ్రెసోళ్లకు గట్ల కావాలని ఉన్నదో ఏమో మరి. 10 హెచ్‌పీ మోటరు పెట్టాలంటే లక్ష రూపాయలు కావాలె. యాడికెంచి తెవాలె. నీదేమి పోతది మాటలు చెప్తవు.. బయట పడ్తవ్. కాంగ్రెస్ వస్తే రైతుల బతుకులు ఆగం అయితయి.

**- క్రిష్టారెడ్డి, రైతు, కొల్లూర్**



### రైతుల బతుకులు ఆగమే..

కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఎప్పుడు కూడా సరిగ్గా కరెంట్ ఇవ్వలేదు. దీంతో బోర్‌మోటర్ల వద్ద పడిగాపులు కాసేవాళ్లం. బీఆర్ఎస్ సర్కార్ వచ్చిన తర్వాత 24 గంటలు కరెంట్ ఇస్తున్నారు. కాంగ్రెస్ వాళ్లు మూడు గంటల కరెంట్, 10హెచ్‌పీ మోటర్ అంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మా రైతుల బతుకులు ఆగమవుతాయి. ఆ కాంగ్రెసోళ్లను రానిచ్చేది లేదు. వాళ్లిచ్చే కరెంటు వద్దు..వాళ్ల మోటర్లు వద్దు. కాంగ్రెస్ నాయకుల్లారా.. సంతోషంగా బతుకుతున్న రైతుల జీవితాలతో ఆడుకోకండి.

**-ఈరం నవీన్, రైతు మాచారెడ్డి.**



### ఎవనికి కావాలే మూడు గంటలు..

కాంగ్రెస్ పార్టీ అంటే నే కబ్జా బాబాల పార్టీ అని పేరున్నది. తెలంగాణ గవుర్నమెంట్‌లో కేసీఆర్ సారు ఇచ్చే 24గంటల కరెంటును తీసేసి, మూడు గంటల కరెంటు మస్తు అంటడు ఎవనికి కావాలె నీ మూడు గంటలు. అసలు మూడు గంటలు ఎవని ముక్కుల పెట్టుకోవాలె. ఎవుసం అంటే తెల్వని కాంగ్రెస్ పార్టీ వాళ్లు మాట్లాడుతుంటే బాధయితది. రైతుల బతుకులు బాగుండాలంటే మంచిగా ఆలోచన చేయాలె. గతంలో బోర్లు వేస్తే గుంటకు నాలుగు కొడితే ఫెయిల్ అయి అప్పులపాలైనం. కేసీఆర్ పుణ్యాన మంచి పంటలు పండిచ్చుకొని బతుకుతున్నం.

**- బసంత్ పటేల్, రైతు, నాగారం**



### మూడు గుంటలు కూడా తడువది..

టీపీసీసీ ప్రెసిడెంట్ మూడు గంటల కరెంటు ఇస్తే చాలు పొలాలకు అంటుండు. ఏమన్న తెలివున్నదా అసలు? మూడు గంటల కరెంటుకు మూడు గుంటలు పారుకం పారది. యాడికెంచి వస్తయో ఏమో ఆలోచనలు. రైతులను నట్టేట ముంచెతందుకు. చాలా ఏండ్లు నీళ్లు లేక కరెంటు లేక గోసపడ్డం. మళ్ల రేవంత్‌రెడ్డి వచ్చి మూడు గంటల కరెంటు. 10హెచ్‌పీ మోటర్ పెడితే గంటకు ఎకరం పారుతది అంటడు ఏమన్న గించమైన ఇంకిత జ్ఞానం ఉన్నదా వాళ్లకు. కాంగ్రెస్ హయాంలో రైతుల బతుకులు రోడ్డు మీద పడ్డాయ్. మల్ల గట్ల చేసేందుకు సూస్తున్నరు కానీ మీ ఆటలు సాగవు.

**- మల్లారెడ్డి, రైతు, తిర్మలాపూర్**



### పచ్చని రైతుల బతుకులు మంట గలిపే ప్రయత్నం..

రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పెట్టిన 24గంటల ఉచిత కరెంటు, అందిస్తున్న రైతుబంధు పథకంతో రైతులు సంతోషంగా బతుకుతున్నారు. కాంగ్రెసోళ్లకు పెట్ట చేతకాలె. కానీ పెట్టిన పథకాన్ని కరెంటు 3 గంటలు సరిపోతది అంటడు రేవంత్ రెడ్డి. ఏమి తెలిసి మాట్లాడుతున్నరో ఏమో. అసలు పచ్చగా ఉన్న రైతుల బతుకులల్ల మంట పెడుదామనుకుంటున్నారా ఈ కాంగ్రెస్ పార్టీ వాళ్లు. ఎవుసం అంటే నిజంగా తెలిసిన నాయకుడు కేసీఆర్. అప్పట్లో ఎరువుల బస్తాల కోసం రోడ్ల మీద ఎండల చెప్పులు పెట్టి కూర్చున్న రోజులు రైతులు మర్చిపోలేం. కాంగ్రెసోళ్లను నమ్మే పరిస్థితి లేదు.

**-శ్రీనివాస్ రెడ్డి, కొల్లూర్, రైతు**

### కాంగ్రెస్ అంటేనే కరెంటు తీసేసుడు..



సీఎం కేసీఆర్ మా కష్టాలను గుర్తించి ఇబ్బందులు లేకుండా చేశారు. 24గంటలు కరెంటు ఇచ్చి పుష్కలంగా పంటలు పండేలా చేస్తున్నాడు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతులకు కేవలం 3గంటల కరెంటు చాలని అనడం సిగ్గుచేటు.10హెచ్‌పీ మోటర్లు పెట్టుకుంటే రూ.లక్షల్లో ఖర్చు వస్తుంది. కాంగ్రెస్ పార్టీకి పొరపాటున ఓటు వేసి మళ్లీ కష్టాలు కొని తెచ్చుకోవద్దు.

**- గునిగెరి రాములు, రైతు, నస్రుల్లాబాద్**


### చాలా ఖర్చు పెట్టాలె...



సమైక్య రాష్ట్రంలో రాత్రిపూట కరెంటు ఇచ్చేటోళ్లు. ఆ ఇచ్చిన కరెంటుతో పొలమంతా సరిగ్గా పారేది కాదు. ఇప్పుడు తెలంగాణ వచ్చినంక సీఎం కేసీఆర్24గంటల కరెంటు ఇస్తున్నడు. ఇటీవల టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఎవుసానికి 3గంటల కరెంటు సాలు...3గంటల్లో పొలం అంతా పారుతుందని చెబుతుండు. ఇందుకు 10హెచ్‌పీ మోటార్లను పెట్టుకోవాలని చెబుతుండు. పొలాలకు 10హెచ్‌పీ మోటర్లు ఉన్నాయా, తేవాలంటే ఎంత ఖర్చు పెట్టాలి? ఎవరు ఇవ్వాలె. ఇలాంటి 10హెచ్‌పీ మోటర్లు వాడితే ట్రాన్స్‌ఫార్మర్లు ఉంటాయా? సామాజిక పరిస్థితులు తెలియని వ్యక్తికి పరిపాలన ఇస్తే ఇంక ఆగమవ్వుడే. ఇలాంటోళ్లకు ఓట్లు వేస్తే మళ్లీ మన బతుకులు మొదటికి వస్తాయి.

**- గొడిసెల నర్సింహులు గౌడ్, రైతు, నస్రుల్లాబాద్.**

### పైప్‌లైను ఆగుతదా..



రేవంత్ రెడ్డి చెప్పినట్లు 10హెచ్‌పీ మోటరు పెట్టుకుంటే పైప్‌లైన్ ఆగుతదా... మా బోరు దగ్గర నుంచి పారకం కోసం మీదికి నీళ్లు పోవడానికి రెండున్నర ఇంచుల పైప్‌లైన్ వేశాం. 10హెచ్‌పీ మోటర్లు పెడితే పైప్‌లైన్లు పగులుతాయి. ఈ విషయం రేవంత్ రెడ్డికి తెలియదా? కొత్తగా పైప్ లైన్ వేయడం సాధ్యం కాదు. 10హెచ్‌పీ మోటర్లు కొనే స్థోమత రైతులందరికీ ఉండదనే సంగతి ముందుగా తెలుసుకోవాలి. రేవంత్ రెడ్డి మతిలేకుండా మాట్లాడుతున్నాడు. రైతులందరూ ఆయనకు దిమ్మ తిరిగేలా ఎలక్షన్ల బుద్ధి చెప్పాలె.

**- పెర్క కృష్ణ, రైతు, మైలారం, నస్రుల్లాబాద్ మండలం.**

### 10 హెచ్‌పీ మోటార్లు భారం..



పొలాల్లో ఉన్న బోర్లకు 3హెచ్‌పీ, 5హెచ్‌పీ మోటర్లే సరిపోతాయి. రైతులు ఈ మోటర్లనే వాడుతున్నారు. కాంగ్రెస్ నాయకులంటున్న 10హెచ్‌పీ లాంటి పెద్ద మోటర్లు ఎప్పుడూ చూడలేదు. వాడలేదు. ఉన్న మోటర్ల ధరలు అధికంగా ఉండగా, ఇంకా పెద్ద మోటర్ల ధరల భారం మోయలేం. నిత్యం ఉంటున్న కరెంటుతో ఈ మోటర్లను నడిపించుకొని పొలం ఎండిపోకుండా పారవెట్టుకుంటున్నాం. మాకు ఏ పెద్ద మోటర్లు వద్దు.

**- కర్ణం భాస్కర్, యువరైతు, మైలారం, నస్రుల్లాబాద్ మండలం.**